ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పన్ను నేరాలు, మనీ లాండరింగ్, ఉగ్రవాద నిధుల సరఫరాను అరికట్టడానికి భారత్, ఇటలీ దేశాలు పలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి.
2. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద టిబిని నిర్మూలించడానికి భారత్ ముందస్తు గుర్తింపు చర్యలు చేపట్టిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు.
3. ఈ రోజు దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది.

---------------------------------------

## PM - ITALY VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఇటలీ పర్యటనను ముగించుకుని న్యూఢిల్లీకి చేరుకున్నారు. భారత్, ఇటలీ దేశాలు నిన్న తమ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకుంటున్నట్లు ప్రకటించాయి. వ్యవసాయం, కీలక ఖనిజాలు, ఆయుర్వేదం, సైన్స్ అండ్ టెక్నాలజీ, భారతీయ నర్సులు భారతదేశం నుండి ఇటలీకి వెళ్లే ప్రక్రియను సులభతరం చేయడం వంటి రంగాలలో ఇరు దేశాలు పలు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. పన్ను నేరాలు, మనీ లాండరింగ్, ఉగ్రవాద నిధుల సరఫరాను అరికట్టడానికి కూడా ఇరు దేశాలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

రోమ్‌లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ... షిప్పింగ్, రేవుల ఆధునీకరణ, బ్లూ ఎకానమీ రంగాలపై ఇరు దేశాలు

కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. ఉక్రెయిన్, పశ్చిమ ఆసియా, ఇతర ఉద్రిక్తతలకు సంబంధించి ఇరు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని చెప్పారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలనేదే భారతదేశ వైఖరి అని మోదీ స్పష్టం చేశారు.

**S/B – PM MODI**

**NSD**

-----------------------------------

**IND- ITALY**

సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి, రెండు పురాతన నాగరికతల మధ్య చర్చలను బలోపేతం చేయడానికి భారత్, ఇటలీ దేశాలు 2027 సంవత్సరాన్ని "సంస్కృతి, పర్యాటక సంవత్సరం"గా జరుపుకోనున్నాయి. ఈ చర్య ఇరు దేశాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడానికి, సాంస్కృతిక దౌత్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోని తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన సంబంధాలు అనేవి కేవలం రాజకీయ, ఆర్థిక సంబంధాల ద్వారానే కాకుండా ప్రజల మధ్య ఏర్పడే బంధాల ద్వారా కూడా ఏర్పడతాయని ఆమె పేర్కొన్నారు.

**NSD**

-----------------------------------

**NADDA - TB**

జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద టిబిని నిర్మూలించడానికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు చర్యలలో ఒకదాన్ని చేపట్టిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. జెనీవాలో జరిగిన 79వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమావేశాల సందర్భంగా.. 'ఊపిరితిత్తుల ఆరోగ్య స్క్రీనింగ్‌పై మంత్రుల దృక్పథాలు' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయాలు వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి పరీక్షించడం, మొబైల్ స్క్రీనింగ్ బృందాలు, కమ్యూనిటీ ప్రచారాలు, అధిక ప్రమాదం ఉన్న

ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలలో క్షయవ్యాధి కేసులను చురుగ్గా గుర్తించే ప్రక్రియను దేశం మరింత విస్తృతం చేసిందని ఆయన చెప్పారు. క్షయవ్యాధి, ఇతర ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించడానికి భారత్ ఆధునిక రోగనిర్ధారణ పద్ధతులను పెంచిందని మంత్రి పేర్కొన్నారు. రోగనిర్ధారణలో జరిగే ఆలస్యాన్ని తగ్గించడానికి, ముఖ్యంగా మారుమూల, వైద్య సేవలు సరిగ్గా అందని ప్రాంతాలలో మాలిక్యులర్ టెస్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, డిజిటల్ చెస్ట్ ఎక్స్-రే సేవలు, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణ సాధనాలు చేతితో పట్టుకునే స్క్రీనింగ్ పరికరాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు నడ్డా వివరించారు.

**NSD**

-----------------------------------

**REV. TN SWEARING IN**

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఇద్దరు కాంగ్రెస్ సభ్యులతో సహా మొత్తం 23 మంది సభ్యులను మంత్రివర్గంలోకి తీసుకుంది. 1967 తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కి ప్రాతినిధ్యం లభించడం ఇదే తొలిసారి. ఈ కొత్త మంత్రివర్గంలో నలుగురు మహిళా మంత్రులు కూడా ఉన్నారు. కొత్త సభ్యులతో ఈ ఉదయం లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ విశ్వనాథ్ అర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వివిధ పార్టీల నాయకులు కూడా ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయ్యారు. తాజా విస్తరణతో, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌తో కలిపి మంత్రివర్గంలోని మొత్తం మంత్రుల సంఖ్య 32 కి చేరింది.

**NSD**

-----------------------------------

**ANTI-TERRORISM DAY**

ఈ రోజు దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజల బాధలను తెలియజేయడం ద్వారా, ఉగ్రవాదం దేశ ప్రయోజనాలకు ఎలా నష్టం కలిగిస్తుందో చూపించడం ద్వారా.. యువతను ఉగ్రవాదానికి, హింసా మార్గానికి దూరం చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ఈ రోజున ఇతర కార్యక్రమాలతో పాటు ప్రతిజ్ఞా స్వీకార కార్యక్రమం

కూడా నిర్వహిస్తారు. 1991లో ఇదే రోజున మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల కుట్రకు బలయ్యారు.

**NSD**

-----------------------------------

**PM-RAJIV GANDHI**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు.

**NSD**

-----------------------------------

**PM-QUOTE**

భారత్ ఆధ్యాత్మిక సాధన, ఆరాధనలతో పాటు శౌర్యం, పరాక్రమం, సర్వజన సంక్షేమాలకు పవిత్రమైన భూమి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈరోజు సోషల్ మీడియా పోస్ట్‌లో ఒక సంస్కృత శ్లోకాన్ని పంచుకుంటూ, గొప్ప వారసత్వం, ప్రాచీన సంస్కృతి కలిగిన ఈ పవిత్ర భూమి అందరినీ ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, శ్రేయస్సులతో ఉంచాలని మోదీ ఆకాంక్షించారు.

**NSD**

-----------------------------------

**RAJNATH SOUTH KOREA MEMORIAL**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, దక్షిణ కొరియా మంత్రి క్వాన్ ఓ-యుల్ ఈరోజు సంయుక్తంగా సియోల్‌లో భారతీయ యుద్ధ స్మారకాన్ని ప్రారంభించారు. కొరియా యుద్ధం ముగిసి 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ఈ స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... కొరియా ద్వీపకల్పంలో శాంతి, మానవతా సహాయం కోసం భారత్ అందించిన సహకారాన్ని గుర్తుచేశారు. రెండు దేశాల ఉమ్మడి చరిత్ర, త్యాగాలు.. 'భారత్-రిపబ్లిక్ ఆఫ్ కొరియా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యానికి' బలమైన పునాదిగా ఉపయోగపడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. భారత సైనికుల పాత్రను స్మరించుకోవడం వల్ల ప్రజల మధ్య పరస్పర

అవగాహన బలపడుతుందని, ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాలపై సరికొత్త దృష్టి సారిస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**NSD**

-----------------------------------

**WORKSHOP-PALM OIL**

అరుణాచల్ ప్రదేశ్‌లోని పాసీఘాట్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ ఫారెస్ట్ లో "ఈశాన్య రాష్ట్రాలలో ఆయిల్ పామ్ వేగవంతమైన అభివృద్ధికి వ్యూహాత్మక పరిష్కారాలు" అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది.

ఈశాన్య కొండ ప్రాంతాలలో ఆయిల్ పామ్ సాగును వేగంగా విస్తరించడానికి వ్యూహాత్మక విధానాలను రూపొందించడం, కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' మిషన్‌కు అనుగుణంగా నూనె గింజల  ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేయడం ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

-----------------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో  భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది.  ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ముంబై ఇండియన్స్‌పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

-----------------------------------

**IMD-WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్‌లలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు వడగాల్పుల వీచే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, విదర్భ, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్,

తెలంగాణ, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఈ రోజు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్ ప్రాంతాలలో ఈ రోజు వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉండవచ్చని పేర్కొంది. అలాగే, రాబోయే రెండు రోజుల పాటు ఒడిశా, ఉత్తరప్రదేశ్, విదర్భలోని కొన్ని ప్రాంతాలలో రాత్రి వేళల్లోనూ వేడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

మరోవైపు, అండమాన్ నికోబార్ దీవులు, అస్సాం, మేఘాలయ, కేరళ, దక్షిణ కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని **IMD** పేర్కొంది.

**NSD**

**-----------------------------------**

**TAPAN** **DP-I** **21-05-2026**

**NADDA - TB**

Union Health Minister J P Nadda said that India has undertaken one of the world's largest screening and early detection efforts to eliminate tuberculosis under the National Tuberculosis Elimination Programme. Mr. Nadda said this while addressing a event on Ministerial Perspectives on Lung Health Screening during the 79th Session of the World Health Assembly in Geneva. He underlined that the country has expanded active case finding among vulnerable populations through house-to-house outreach, mobile screening teams, community campaigns and focused drives in high-risk areas. The Minister further informed that India has significantly scaled up modern diagnostics to detect TB and other lung diseases. Mr Nadda added that molecular testing platforms, digital chest X-ray services, AI-assisted interpretation tools, handheld screening devices are being deployed to reduce diagnostic delays, particularly in remote and underserved regions. He stressed that innovation must serve equity and technology must reach the last mile.

**<><>DIPENDRA/1028 HRS**

**TAPAN : SAPNA DP-I 21-05-2026**

**WORKSHOP-PALM OIL (For N&E Region)**

A three-day National Workshop on "Strategic Solutions for Rapid Development of Oil Palm in the Northeast begins at Pasighat College of Horticulture and Forestry in Pasighat, Arunachal Pradesh. The workshop aims on strategic approaches for rapid expansion of oil palm cultivation in the Northeastern Hill regions and formulation of a 'roadmap' for achieving self-reliance in vegetable oil production following the central govt's Atmanirbhar Bharat mission. The workshop is jointly organized by the CHF, Society for Promotion of Oil Palm Research and Development ICAR-IIOPR, Central govt's Agriculture & Farmers Welfare department and oil palm processing companies.

**<><>MANOJ KUMAR SHARMA/ITANAGAR/MAIL/1020 HRS**

**TAPAN DP-I 21-05-2026**

**GADKARI HIGHWAY MEETING**

Union Minister of Road Transport and Highways Nitin Gadkari reviewed the Quality and Maintenance progress of various highways of Tripura, Arunachal Pradesh, and Sikkim in New Delhi. On the occasion, Mr Gadkari emphasised the timely execution and the adoption of advanced technologies to ensure sustainable, efficient highways to strengthen connectivity and commuter convenience. The Minister also directed officials to ensure full monsoon preparedness with preventive measures and robust response systems to uphold road safety and durability. He further called for outcome-driven execution with clear accountability at every stage, ensuring long-term performance of highway assets.

In a social media post, Mr Gadkari said that he acted on feedback received through media and social media, and reviewed the Quality and Maintenance progress of these National Highways. Minister of State for Road Transport and Highways Ajay Tamta and Harsh Malhotra, and other senior officials also attended the meeting.

**<><>DIPENDRA/SAMARTH/1016 HRS**

**TAPAN : NAVNEET DP-I 21-05-2026**
**REV. TN SWEARING IN**

Tamilnadu will have a coalition cabinet from today. The Joseph Vijay-led Government had inducted 23 members, including two Congress members, in the Cabinet. The National Party INC has been represented since 1967 in the State Cabinet. The new Cabinet also has four women ministers. The new members were sworn in by State Governor Vishwanath Arlekar this morning at Lok Bhavan. Leaders from the parties supporting the Government were also present in the Oath ceremony. Now the cabinet has a total of 32 ministers, including Chief Minister C.Joseph Vijay.

**JOY/CHENNAI/MAIL/1147**

**TAPAN DP-II 21.05.2026**
**RAJNATH SOUTH KOREA MEMORIAL**
Defence Minister Rajnath Singh and Minister of Patriots and Veterans Affairs of South Korea Kwon Oh-eul today jointly inaugurated the Indian War Memorial at Imjingak Park in Seoul. Constructed as part of the commemorative events marking the 75th anniversary of the Korean War, the memorial stands as a tribute to the courage, sacrifice and humanitarian service rendered by the 60 Para Field Ambulance of the Indian Army and the Custodian Force of India during the war.

In his remarks, the Defence Minister highlighted the enduring legacy of India's contribution to peace and humanitarian assistance on the Korean Peninsula. He noted that the shared history and sacrifices of the two nations continue to serve as a strong foundation for the India-Republic of Korea Special Strategic Partnership. Mr Singh added that commemorating the role of Indian troops helps strengthen people-to-people understanding and brings renewed attention to the historic bonds between the two countries.

The Minister of Patriots and Veterans Affairs of South Korea expressed deep appreciation for India's role during the Korean War. He acknowledged the lasting bonds of friendship forged through the sacrifices and humanitarian service of Indian troops. A Memoranda of Understanding (MoU) was also signed by the two leaders aimed at cooperation for honouring the veterans of the Korean War and strengthening exchanges between them. A memoir was also released in remembrance of the selfless

sacrifice of the soldiers.

The two Ministers also laid a wreath at the memorial and paid homage to the brave Indian personnel whose service continues to be remembered with deep respect and gratitude by the people of South Korea. With the inauguration of the Indian War Memorial, the Defence Minister has concluded his four-day visit to Vietnam and South Korea.

**<><><>ANKIT/ 1118 HRS**

**India - Italy**

India and Italy will celebrate 2027 as the "Year of Culture and Tourism" to promote cultural exchanges and strengthen dialogue between the two ancient civilisations. Italian Prime Minister Giorgia Meloni said, the initiative will help deepen mutual understanding and further strengthen cultural diplomacy between the two countries. She said, stronger ties between countries are measured not only through political and economic relations but also through connections between people and societies.

**PM-RAJIV GANDHI**

Prime Minister Narendra Modi, sharing a social media post, has paid tributes to former Prime Minister Rajiv Gandhi on his death anniversary.

**PM-QUOTE**

Prime Minister Narendra Modi today said that India has been a sacred land of spiritual practice and worship as well as courage, strength and all-welfare. Sharing a Sanskrit quote in a social media post, Mr Modi wished that this sacred land of great heritage and ancient culture always keeps everyone full of happiness and prosperity

**ANTI-TERRORISM DAY**

Anti-Terrorism Day is being observed today across the nation. The objective behind observance of this day is to wean away the youth from terrorism and the cult of violence by highlighting the sufferings of common people and showing as to how it is prejudicial to the national interest. The

day is marked by a pledge taking ceremony among other activities. It was on this day in 1991 that former Prime Minister Rajiv Gandhi fell to the designs of terrorists.

## IMD-WEATHER

India Meteorological Department (IMD) has issued an orange alert for heat wave conditions today at places over Delhi, Haryana, and Chandigarh. Heat wave conditions are also likely to prevail during the day over parts of Madhya Pradesh, Punjab, Uttar Pradesh and Vidarbha, Bihar, Chhattisgarh, Coastal Andhra Pradesh, Himachal Pradesh, Odisha, Rajasthan, Telangana and Uttarakhand. According to the Met Department, Gangetic West Bengal, Tamil Nadu, Puducherry and Karaikal are expected to experience hot and humid weather conditions today. Warm night conditions are likely in parts of Odisha, Uttar Pradesh and Vidarbha during the next 2 days.

The Weather Agency also predicted heavy rainfall today over Adaman and Nicobar Islands, Assam, Meghalaya, Kerala, South Interior Karnataka, Sub Himalayan West Bengal and Sikkim.

## IPL CRICKET

In IPL Cricket, Kolkata Knight Riders defeated Mumbai Indians by 4 wickets at their home ground Eden Gardens last night to keep Playoff hopes alive. Chasing a target of 148 runs in a rain affected match, Kolkata Knight Riders overhauled the target with 4 wickets in-hand and 7 balls to go. Manish Pandey scored highest 45 runs, while Rovman Powell contributed 40 runs in the chase. Manish Pandey was adjudged Player of the Match. For Mumbai Indians, Corbin Bosch bagged 3 wickets.

Earlier, after being invited to bat first, Mumbai Indians scored 147 for 8 in stipulated 20 overs. Corbin Bosch scored highest 32 runs for Mumbai Indians. On the other hand, bowlers of KKR dominated the 22 yards as Saurabh Dubey, Cameron Green and Kartik Tyagi each picked up 2 wickets.

In today's fixture, Gujarat Titans will take on Chennai Super Kings at the Narendra Modi Stadium in Ahmedabad. The match will begin at 07:30 PM. Gujarat Titans have already qualified for the Playoffs, while the Chennai Super Kings are eying for the fourth spot in the points table.